మలక్‌పేట గంజ్‌లో చలివేంద్ర ప్రారంభం



మార్కెట్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్‌ అధికారులు, సిబ్బంది

చాదర్‌ఘాట్‌: మలక్‌పేటలోని హైదరాబాద్‌ వ్యవసాయ మార్కెట్‌లో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని చల్లని తాగునీటి ఏర్పాట్లు చేశామని మార్కెట్‌ ఎస్‌జీఎస్‌ దామోదర్‌ తెలిపారు. మంగళవారం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్‌కు వచ్చే రైతులు, వినియోగదారులు, కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్‌–1 కార్యదర్శి చిలక నర్సింహారెడ్డి, కమిషన్‌ మర్చంట్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు చేగూరి వెంకట రమణ, సభ్యులు కృష్ణ, జగదీష్‌, సురేష్‌ పాల్గొన్నారు.

3.10కోట్ల మందికి లబ్ధి



ఎన్టీఆర్‌నగర్‌లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆర్‌కేపురం డివిజన్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు పున్న గణేష్‌ నేత అన్నారు. మంగళవారం ఎన్టీఆర్‌నగర్‌లో రేషన్‌ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సన్న బియ్యం పంపిణీతో సుమారు 3.10కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది. త్వరలో 10లక్షల మందికి కొత్త రేషన్‌కార్డులు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు ఉపేందర్‌ రెడ్డి, బండి మధుసూదన్‌రావు, కుంచారపు సురేష్‌, తలాటి రమేష్‌ నేత, గోదా కళ్యాణ్‌ యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట 15, వంకాయ 23, బెండ 35, పచ్చి మిర్చి 35, కాకర 35, బీర 45, క్యాబేజి 8, ఫ్రెంచిబీన్స్‌ 75, క్యారెట్‌ 19, దొండ 26–35, చిక్కుడు 55, గోకర 35, బీట్‌రూట్‌ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 23, దోస 18, సొరకాయ 9, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 40లుగా ఉన్నాయి. గమనిక: ఈ ధరలు బుధవారం ఉదయం 9గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలి



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్‌: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ మొద్దులచ్చిరెడ్డి అన్నారు. వైదేహినగర్‌కాలనీలోని మదర్‌ థెరిసా చారిటబుల్‌ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను ఆయన ప్రదానం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత మహాత్మాగాంధీ లా కళాశాల ఈసీ సభ్యులు, కోయ కోటేశ్వరావు, సభ్యులు సునీత, సుజాత, మేరీ, ఉమా, యోగిత, రాజు, సంతోష్‌, కిరణ్‌ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



శేఖర్‌(ఫైల్‌)

నాగోలు: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన నాగోలు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. నాగోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ అజయ్‌నగర్‌ కాలనీలో నివాసం ఉండే చిలకల శేఖర్‌(25) నగరంలో ప్రైవేట్‌ ఉద్యోగం చేస్తున్నాడు. గతనెల 28వ తేదీన రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రాత్రి కుటుంబ సభ్యులు శేఖర్‌ ఫోన్‌ చేయగా ఇంటికి వస్తున్నానని చెప్పి రాత్రి అయిన ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతడికి ఫోన్‌ చేస్తే లిఫ్ట్‌ చేయలేదు. సోమవారం రాత్రి శేఖర్‌ తల్లి చిలకల లత నాగోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ

- నెలకు సుమారుగా 4,188 మెట్రిక్‌ టన్నుల సన్న బియ్యం పంపిణీ
- రేషన్‌షాపులకు సరిపడా స్టాక్‌ను విడుదల చేశాం: ఏఎస్‌ఓ పుల్లయ్య
- మన్సురాబాద్‌లో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సరూర్‌నగర్‌ నగర్‌ సర్కిల్‌ పరిధిలో 2,10,126 కార్డులు



ఎల్‌బీనగర్‌ నియోజకవర్గంలో సన్న బియ్యం పంపిణీ కోసం రేషన్‌ దుకాణాల వద్ద క్యూలో నిల్చున్న లబ్ధిదారులు

ఎల్‌బీనగర్‌: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్న బియ్యం ఎల్‌బీనగర్‌ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో పేదలకు ఉచితంగా పంపణీకి శ్రీకారం చుట్టారు. దశాబ్దాల తరబడి దొడ్డు బియ్యం తింటూ ఇబ్బంది పడిన పేదలు సన్న బియ్యం పంపిణీతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం అన్ని రేషన్‌ షాపుల వద్ద అట్టహాసంగా ప్రారంభమైంది, రంగారెడ్డి జిల్లా సివిల్‌ సప్‌లైయి అధికారులు ముందుగానే అన్ని రేషన్‌ షాపులకు తగినంత నిల్వలను పంపిణీ చేశారు. ఉదయం నుంచే లబ్ధిదారులు రేషన్‌ షాపుల వద్ద క్యూ కట్టారు. గంటల కొలది ఉండి సన్నబియ్యాన్ని సంబురంగా ఇంటికి పేదలు తీసుకెళ్తున్నారు. గతంలో లాగే కార్డుదారుడుకి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున పంపిణీ చేశారు. సామాన్యులు ప్రస్తుతం సన్న బియ్యం కొనాలంటే ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో ప్రజలు తినే పరిస్థితి లేదు. దీనికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి జీవులకు ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఒక్క రోజుల్లోనే రికార్డుస్థాయిలో బియ్యం పంపిణీ చేశామని రేషన్‌ షాపుల నిర్వాహకులు పేర్కొనడం గమనార్హం.

బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మన్సురాబాద్‌లో జరిగిన మొదటి రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి డబుల్‌బెడ్‌ రూం వద్ద పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పేదలకు కడుపు నిండ అన్న పెట్టినప్పుడే ఆకలి తీరిన ట్లని ఆయన పేర్కొన్నారు. మరో కార్యక్రమంలో మన్సురాబాద్‌ కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి పాల్గొని మధురానగర్‌ కాలనీలోని రేషన్‌ దుకాణం వద్ద సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. కరోనా నుంచి నేటి వరకు పేదలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. బియ్యం పంపిణీ పేదలకు వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు.

2.10లక్షల మంది కార్డుదారులకు లబ్ధి..

ఈ సన్న బియ్యం వలన ఎల్‌బీనగర్‌ నియోజకవర్గం పరిధిలోని సరూర్‌నగర్‌ సర్కిల్‌లో సుమారుగా 2,10.126 కార్డుదారులు ఉన్నారు. గతంలో రేషన్‌ దుకాణాల్లో దొడ్డు బియ్యం ఇచ్చారు. ఇవి పొందినవారు చాలా వరకు బయట మార్కెట్‌లో అమ్మేవారు. కొన్ని చోట్ల డీలర్లు బియ్యానికి బదులు డబ్బులు ఇచ్చేవారు. ఇవి అడ్డదారిలో తిరిగి గోదాంలోకి వెళ్లేవి. తిరిగి వాటినే పంపిణీ చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ప్రతి నెల ఏదో రూపంలో రేషన్‌ పంపిణీలో అక్రమాలు చోటు చేసుకునేవి. సన్న బియ్యం పంపిణీ ద్వారా అక్రమాలకు చెక్‌ పడుతుందని అధికారులు భావిస్తున్నారు.



మధురానగర్‌లో పంపిణీ చేస్తున్న కార్పొరేటర్‌ కొప్పుల

218 రేషన్‌ షాపుల నుంచి పంపిణీ..

నియోజకవర్గ పరిధిలో సరూర్‌నగర్‌ సర్కిల్‌ పరిధిలో 218 రేషన్‌ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా సుమారుగా 2.10లక్షమంది కార్డులు ఉన్నాయి. కార్డులో ఉన్న అర్హులకు 6కిలోల చొప్పున బియ్యం సరఫరా చేస్తున్నారు. ఇవి కాకుండా అంత్యోయ అన్న యోజన కార్డులు సుమారుగా 4,389 ఉన్నాయని వీరికి 35 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెల 2.10లక్షల కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి సుమారుగా 4,188.26 మెట్రిక్‌ టన్నుల బియ్యం అవసమని ఇందుకు కావల్సిన ఏర్పాట్లను చేశామని సరూర్‌నగర్‌ సివిల్‌ సప్‌లైయి అధికారి పుల్లయ్య తెలిపారు.

సంతోషంగా ఉంది..



ఎన్నో ఏళ్లుగా దొడ్డు బియ్యం తింటున్న మాలాంటి పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషంగా ఉంది. కాయ కష్టం చేసి వచ్చి సన్న బియ్యం తినాలంటే ధరలు మండిపోతున్నాయి. సన్న బియ్యం ఇవ్వడం వలన కుటుంబమంతా సంతోషంగా ఉన్నాం.

– ఇస్తారి, మన్సూరాబాద్‌

హెచ్‌సీయూ భూములను కాపాడుకుందాం



సీపీఎం నేతలను ముందస్తుగా అరెస్టు చేసిన హయత్‌నగర్‌ పోలీసులు

మన్సూరాబాద్‌: హైద్రాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ భూములను కాపాడుకుందామని సీపీఎం హయత్‌నగర్‌ సర్కిల్‌ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, కొత్త గణేష్‌గౌడ్‌, వంశీ పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ ఎదుట ధర్నా పిలుపులో భాగంగా సీపీఎం నేతలను హయత్‌నగర్‌ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ ప్రభుత్వం ప్రజాపాలన అని చెబుతూ నియంతృత్వ పోకడల వైపు వెళ్తోందని విమర్శించారు. సెంట్రల్‌ యూనివర్సిటీ భూములను అక్రమంగా విక్రయించడాన్ని నిరసిస్తూ ధర్నా చేయటానికి ప్రయత్నిస్తే అక్రమంగా అరెస్టులు చేయడంపై మండిపడ్డారు. విద్యావిధానానికి అధికంగా నిధులు కేటాయించాల్సింది పోయి విద్యా కేంద్రాలకు ఉన్న భూములను అమ్మడం ఏమిటని ప్రశ్నించారు. పేదలకు విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా ఉందించాలని డిమాండ్‌ చేశారు. ప్రజల పక్షాన సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుదని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసే నేతలకు అక్రమ అరెస్టులు చేయటంపై తీవ్రంగా ఖండించారు.

కోయల్‌ తిరుమంజనం

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ వాసవీకాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో మంగళవారం కోయల్‌ తిరుమంజనం (దేవాలయం శుభ్రం చేయడం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్‌ సోమా సురేష్‌కుమార్‌, ఫౌండర్‌ చైర్మన్‌ గౌరిశెట్టి చంద్రశేఖర్‌ గుప్త, వైస్‌ చైర్మన్‌ నాగమల్ల శ్రవణ్‌కుమార్‌, ప్రధాన కార్యదర్శి గంప జగన్‌, కోశాధికారి అంజయ్య, సెక్రటరీ దాచేపల్లి శ్రీనివాస్‌, వనం రంగయ్య, శ్రీధర్‌, వెంపటి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.



కేంద్ర మంత్రులకు నవమి ఆహ్వానం

చంచల్‌గూడ: కుర్మగూడ డివిజన్‌ ఉప్పరిగూడలో శ్రీరామభక్త సమాజం ఈనెల 6వ తేదీన నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు ఆహ్వాన పత్రిక అందజేసింది. నాలుగు దశాబ్దాలుగా అత్యంత వైభవంగా 16 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సమాజం ప్రతినిధులు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు రాజుయాదవ్‌, నిరంజన్‌యాదవ్‌, ధన్‌రాజ్‌యాదవ్‌ పాల్గొన్నారు.





కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నిర్వాహకులు

అలరించిన కూచిపూడి ప్రదర్శన



ఉప్పల్‌: ఉప్పల్‌ మినీ శిల్పారామంలో ఉగాది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కరుణశ్రీ శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. మూషికవాహన, తాండవ నృత్యకారి, గరుడగమన తదితర అంశాలతో కళాకారులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



యుగంధర్‌ శర్మకు సీఎం రిలీఫ్‌ ఫండ్‌ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్‌: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన యుగంధర్‌ శర్మ హాస్పిటల్‌ చికిత్స చేయించుకున్నాడు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.48.000 వేల చెక్కును మంగళవారం ఆమె లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కేపురం డివిజన్‌ బీఆర్‌ఎస్‌ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌ శర్మ, నాయకులు సాజిద్‌, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, జగన్‌ మోహన్‌ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్‌, వలిగొండ దీపు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఈవూరి బద్రీనాథ్‌తో మేగావత్‌ గణేష్‌

చంపాపేట: రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని జిల్లా కాంగ్రెస్‌ అధికార ప్రతినిధి ఈవూరి బద్రీనాథ్‌ అన్నారు. తెల్ల రేషన్‌కార్డు లబ్దిదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరచిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కర్మన్‌ఘాట్‌ రేషన్‌షాప్‌లో లబ్దిదారులకు ఆయన చేతుల మీదుగా కాంగ్రెస్‌ పార్టీ నేతలతో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్‌ కుమార్‌, తోకటి కిరణ్‌, ఆల వెంకటరెడ్డి, ప్రవీణ్‌గౌడ్‌, శ్రీకాంత్‌గౌడ్‌, బాబుగౌడ్‌, ప్రకాష్‌ గుప్తా, మేగావత్‌ గణేష్‌, శివ, వెంకటేష్‌, చింటూ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌ షాపులు బంద్‌ చేయాలి

బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్‌, మాజీ డిప్యూటీ మేయర్‌ ఇబ్రాం శేఖర్‌

బడంగ్‌పేట్‌: కార్పొరేషన్‌ పరిధిలోని అన్ని గ్రామాలు, డివిజన్‌లలో బెల్టు షాపులు బంద్‌ చేయించేలా అందరం కలిసి పార్టీల కతీతంగా పోరాడుదామని బీఎస్పీ రాష్ట్ర కన్వీనర్‌, మాజీ డిప్యూటీ మేయర్‌ ఇబ్రాం శేఖర్‌ అన్నారు. మంగళవారం బాలాపూర్‌లో బెల్టు షాపులు బంద్‌ విషయంపై అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌ మాట్లాడుతూ.. వైన్‌ షాపుల నిర్వహణకు ప్రభుత్వం కొంత సమయం కేటాయించిందని, కానీ బెల్టు షాపులు 24 గంటలు పనిచేస్తున్నాయన్నారు. కూలీనే నమ్ముకున్న కుటుంబాలు, రెక్కాడితే కడుపు నిండని కుటుంబాలు తాగుడుకు బానిసై ఆనారోగ్యాల బారిన పడి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, పలు రాజకీయ పార్టీల నాయకులు కలిసికట్టుగా పోరాడి బెల్టు షాపులు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గంజాయిని కూడా లేకుండా పారదోలాలన్నారు.

యోగాతో వ్యాధులు దూరం

ఆయుష్‌ యోగా కేంద్రం డైరెక్టర్‌ డాక్టర్‌ సత్యారెడ్డి

రామంతాపూర్‌ : ఆహార నియమాలతో నియమబద్ధమైన జీవనశైలి తగినంత విశ్రాంతితో పాటు నిత్యం యోగసాధన చేసిన వారు గుండె సంబంధిత వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని ఆయుష్‌ యోగా కేంద్రం డైరెక్టర్‌ డాక్టర్‌ దొడ్ల సత్యారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బాల భారతి స్కూల్‌లో 'యోగాసనాలు వ్యాధుల నివారణ' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధిక రక్తపోటు మధుమేహం, ఉబకాయం, థైరాయిడ్‌, సైనస్‌ మైగ్రేన్‌ తలనొప్పి, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులను యోగా థెరపీ ద్వారా నివారించవచ్చన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజూ ఉదయం సాయంత్రం, స్థానిక బాలభారతి పాఠశాలలో ప్రత్యక్షంగా ఆన్‌లైన్‌ ద్వారా శిక్షణ తరగతులు ఈనెల 5 నుంచి ప్రారంభిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు 9246173775 ఫోన్‌ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం ఎఫ్‌సీఐకాలనీలో యూజీడీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం డివిజన్‌ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో ఎఫ్‌సీఐ కాలనీ నుంచి ఆర్‌టీసీ కాలనీ వరకు రూ.56లక్షలతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 450ఎంఎం డయా పైప్‌లైన్‌ వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ డివిజన్‌ అధ్యక్షుడు చింతల రవికుమార్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ లగ్గోని శ్రీధర్‌గౌడ్‌, నాయకులు మధుగౌడ్‌, జైపాల్‌రెడ్డి, నవీద్‌, రాంమోహన్‌, అజయ్‌యాదవ్‌, రాజు నాయీ, ముకుందరాజ్‌, నర్సింహారావు, శేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

మేం మంజూరు చేయించిన పనులకు ఎమ్మెల్యే ఎలా శంకుస్థాపన చేస్తారు?

కాంగ్రెస్‌ తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్‌ మధుయాష్కీగౌడ్‌ సహకారంతో జలమండలి నుంచి ఎఫ్‌సీఐ కాలనీ నుంచి ఆర్‌టీసీ కాలనీ వరకు భూగర్భ డ్రైనేజీ పనుల కోసం రూ.56 లక్షలు తాము మంజూరు చేయించామన్నారు. తమకు సమాచారం లేకుండా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆ పనులకు ఎలా శంకుస్థాపన చేస్తారని వనస్థలిపురం కార్పొరేటర్‌ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం ఎఫ్‌సీఐ కాలనీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్‌ నాయకులతో కలసి ఆయన మాట్లాడారు. నాలుగేళ్లుగా అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే తనకు ముందస్తు సమాచారం ఇవ్వడం లేదన్నారు. అయినా అభివృద్ధి ఆగకూడదనే ఉద్దేశంతో తాను పనులను అడ్డుకోలేదని అన్నారు.

అభద్రత భావంలో ఎమ్మెల్యే ఉన్నారు..

ఎమ్మెల్యే అభద్రత భావంలో ఉన్నారని ఆరోపించారు. మంత్రులు, మేయర్‌ను నియోజకవర్గానికి రాకుండా చూస్తున్నారని విమర్శించారు. తాను కాంగ్రెస్‌ పార్టీలో చేరిన ఈ ఆరు నెలల్లో రూ. 12 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టానని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన పనితీరు మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో హైదరాబాద్‌ మార్కెట్‌ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్‌, కాంగ్రెస్‌ పార్టీ డివిజన్‌ అధ్యక్షుడు కుట్ల నర్సింహాయాదవ్‌, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, దేరింగుల కృష్ణ, హరిందర్‌రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వనస్థలిపురం ఎఫ్‌సీఐకాలనీలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్‌ వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్‌ నాయకులు

నేడు విద్యుత్‌ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్‌: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్‌ డివిజినల్‌ ఇంజినీర్‌ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ న్యూనాగోలు, సమతాపురి, భవ్య ఆస్పత్రి ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు. 11కేవీ మమతానగర్‌, వెంకటరమణకాలనీ, ఆదర్శనగర్‌ ఫీడర్ల పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

హెచ్‌సీయూ భూముల వేలం నిలిపివేయాలి

మీర్‌పేట: హెచ్‌సీయూలోని భూముల విషయంలో ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఎం, సీపీఐ బాలాపూర్‌ మండల నాయకులు దాసరి బాబు, అయోధ్య వెంకట్రామిరెడ్డి డిమాండ్‌ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ఆందోళనకు పిలుపునిచ్చిన సందర్భంగా మంగళవారం వామపక్ష నాయకులను ముందస్తుగా అరెస్ట్‌ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ప్రభుత్వం ఆపలేదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల వేలంను నిలిపివేయాలని, లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT:: L.B.NAGAR GW O.P.No. 20 of 2025

Between:
Vadla Kalpalatha & 2 others ...Petitioners
and
All Concerned ...Respondent
To,
All Concerned.

All the people are hereby informed that petitioners herein filed the above Guardian O.P., seeking for the relief of sell away or alienate the 2/3rd share of the minors viz., **1. Vadla Siri Prasanna** D/o. late Vadla Arun Kumar, Aged 13 years, Occ: Student, **2. Vadla Vishnu Priya,** D/o. late Vadla Arun Kumar, Aged 12 years, Occ: Student in the Petition Schedule Property i.e., **Petition Schedule of Property:** All that house bearing New H.No.9-6-99/51 (old H.No.9-6-8/4; old H.No.6-3-24/Part), admeasuring 116.66 Sq.Yards or 97.54 Sq.Mts., Plot No.10/Part, in Sy.Nos. 1 to 7 consisting of ground floor in 700 sft., with R.C.C. Roof, Ward No.9, Block No.6, S.G.R. Colony of Thummalakunta village, Saroornagar Revenue Mandal, Ranga Reddy district, GHMC., under L.B.Nagar Circle, bounded by **North:** Plot No.6; **South:** 30 Feet wide road; **East:** Plot No.9; **West:** Plot No.10/Part; and to purchase other land in the name of minor daughters viz., 1. Vadla Siri Prasanna, D/o. late Vadla Arun Kumar, Aged 13 years, Occ: Student, **2. Vadla Vishnu Priya,** D/o. late Vadla Arun Kumar, Aged 12 years, Occ: Student in the petition Schedule Property and to deposit the remaining amount in any nationalized Bank in the name of the minors till the minors attain majority and to spend interest accrued thereon for the educational and personal needs of the minor daughters till they attain majority and as such if anybody ahave any objection over the above subject properties or minors, may appear on 21.04.2025 before the above said Hon'ble Court either in person or duly instructed by your Advocate at 10.30 a.m. without fail. Otherwise, the said petition will be decided exparte. Hence. this Notice.

By order of the Court
Sd/- Gajjala Venkata Reddy
B.A.L, B.L., PGDADR (NALSAR), LL.M.
Advocate
Plot No.80/B, Road No.3, Green Hills Colony, Kothapet, Hyd.-102, Mobile No.9989286688